క్లుప్తంగా

వాగ్గేయకార సంకీర్తనలు.. తెలుగు భాషా వీచికలు



విజయవాడ కల్చరల్: వాగ్గేయకార సంకీర్తనలు తెలుగు భాషా వీచికలని సంగీత విద్వాంసుడు డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో గురువారం వాగ్గేయకారుల తెలుగు భాషా సేవ అంశంగా సదస్సును నిర్వహించారు. భూసపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తల్లో భక్తి భావంతో కూడిన సామాజిక అంశాల ప్రస్తావన కనిపిస్తుందన్నారు. డాక్టర్ కావూరి సత్యవతి, ఆకాశవాణి విశ్రాంత ప్రోగ్రామ్ ఆఫీసర్ కేబీ ఆనంద్, గద్దం సత్యనారాయణ, నీలం దుర్గారావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



పాయకాపురం(విజయవాడరూరల్): రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నివాసం ఉంటున్న పొందర కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఏ కేటగిరి కింద సర్టిఫికెట్లు మంజూరు చేసేందుకు జీఓ ఇవ్వడం పట్ల ఆ కులస్తులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే మల్లాది విష్ణును సత్కరించారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాంబే కాలనీకి చెందిన రమణమ్మ, జగదీష్, కరుణాకర్‌పాత్రోతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన పొందర కులపెద్దలు పాల్గొన్నారు. అదే విధంగా కళింగ వైశ్యులకు బీసీ డీ కేటగిరి కింద సామాజిక హోదా కల్పించినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ సామాజికవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు వడ్డి శ్రీనివాసరావు(వాసు) ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర కళింగ వైశ్యులు రాష్ట్ర కమిటీ పెద్దలు పొట్నూరి గణేష్‌కుమార్, జనరల్ సెక్రటరీ దేవరశెట్టి శ్రీరామ్మూర్తి, ఎస్. ప్రసాద్ రావు, విశ్వేశ్వరరావు, తిరుమలరావు, సత్యనారాయణ, గౌరీశంకర్, వి.రజని సత్కరించారు.

నేడు పింక్ టాయిలెట్ ప్రారంభం

పటమట(విజయవాడతూర్పు): నగరపాలక సంస్థ మహిళలకు ప్రత్యేకంగా బెంజిసర్కిల్ వద్ద జాతీయ రహదారి–16 వెంట రూ. 20 లక్షలతో నిర్మించిన పింక్ టాయిలెట్ శుక్రవారం ఉదయం 10.30గంటలకు ప్రారంభిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దిన్కర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, విజయవాడ మహిళా చైర్‌పర్సన్స్, కోఆప్టెడ్ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొంటారని పేర్కొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 20 మందికి జైలు, జరిమానా

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి జైలు, జరిమానా విధిస్తూ ఏడో, ఎనిమిదో అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టుల న్యాయమూర్తులు కె.సురేష్, వి.విజయ కుమార్ రెడ్డిలు తీర్పు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె. రాణా ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం తాగి వాహనాలు నడిపే చోదకులపై శుక్రవారం 1, 2, 4వ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 20 మందిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. వారిలో ఒక్కొక్కరికీ ఒక్కో రకమైన శిక్ష వేశారు. 12 రోజుల నుంచి గరిష్టంగా నెల రోజుల వరకూ జైలు శిక్షతో పాటు ప్రతి ఒక్కరికీ రూ. 10వేలు జరిమానా విధించారు.

19న వ్యాసరచనల పోటీలు

విజయవాడ కల్చరల్: జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోలుకొండ మంగతాయారు స్మారక, సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు మహిళా సాధికారిత–నాకు నచ్చిన మహిళ అంశంగా వ్యాసరచనల పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు వి.ఉమామహేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో పోటీలు జరుగుతాయని విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని, వివరాలకు 63001 22018 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ముస్లిం సమస్యల పరిష్కారమే లక్ష్యం

పాయకాపురం(విజయవాడరూరల్): సెంట్రల్ నియోజకవర్గంలోని ముస్లిం, మైనార్టీల సమస్యలను తెలుసుకునేందుకు ఆజాద్ ముస్లిం కమిటీ సభ్యులు ఘర్ ఘర్‌కు ఆజాద్ (గడప గడపకు ఆజాద్) పేరుతో వెళ్లనున్నట్లు ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా ఓ ప్రకటనలో తెలిపారు. నెలలో నాలుగు ఆదివారాలు ఒక్కో ఆదివారం 30 ముస్లిం కుటుంబాలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటామన్నారు. అలాగే ప్రతి శుక్రవారం మసీదు పెద్దలను కలుస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన ఆదివారం 61వ డివిజన్లో ముఖ్యనాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జగనన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నారని ఏపీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 28వ డివిజన్ లక్ష్మీనగర్‌లో 203వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరిగింది. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జి కనపర్తి కొండలరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత నెహ్రూ బొమ్మ సెంటర్ దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంను సందర్శించి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. పేద వర్గాలకు ఈ ప్రభుత్వం చేసిన మేలును తెలియజేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ దోపిడీ పాలనకు, సీఎం జగన్ పారదర్శక పాలనకు వ్యత్యాసాన్ని వివరించారు. 203వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో 1,513 మందికి 4 కోట్ల 88 లక్షల 6 వేల 881 రూపాయలు డిబిటీ ద్వారా లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే నాన్ డీబీటీ ద్వారా 631 మందికి 2 కోట్ల 22 లక్షల 91 వేల 771 రూపాయలు.. మొత్తంగా 2,144 మందికి రూ. 7.10 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. సీడీఓ జగదీశ్వరి, నాయకులు తిరుమలరాజు మురళీకృష్ణంరాజు, కమ్మిలి రత్నకుమార్, కగ్గా పాండు పాల్గొన్నారు.



రాజీవ్ నగర్లో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

ఇది జనరంజక పాలన..

పాయకాపురం(విజయవాడరూరల్): రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన అద్భుతమని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 63వ డివిజన్ రాజీవ్‌నగర్లోని 273వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం సచివాలయాన్ని సందర్శించి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. 273వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లల్లో 12 కోట్ల 34లక్షల31వేల570 రూపాయలు డీబీటీ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చినట్లు వెల్లడించారు. నాన్ డీబీటీ ద్వారా 8కోట్ల 85లక్షల 37వేల 631 రూపాయలు మొత్తంగా 21కోట్ల 19లక్షల 69వేల201 రూపాయల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు మోదుగుల గణేష్, సీహెచ్ రవి, అలంపూరు విజయ్, ఎండీ రఫీ, జగదీశ్వరి, అడ్మిన్ పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి కృషి

వీఎంసీ స్థాయీ సంఘం సమావేశంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి

పటమట(విజయవాడతూర్పు): విజయవాడను అంతర్జాతీయ నగరాల మాదిరి అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నామని వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మిఅన్నారు. మేయర్ ఆధ్వర్యంలో గురువారం వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో స్థాయీ సంఘ సమావేశం జరిగింది. మొత్తం 19 అంశాలు అజెండాలో ప్రతిపాదనలు రాగా అందులో 14 అంశాలను ఆమోదించగా రెండింటిపై వాదిస్తూ తీర్మానం చేశారు. ఒక అంశాన్ని రికార్డు చేయగా మరో అంశాన్ని ధ్రువీకరించారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులు, వీఎంసీ విభాగం అధికారులు పాల్గొన్నారు.



వీఎంసీ స్థాయీసంఘం సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

ప్రధానాంశాలివి..

- సర్కిల్ 2 పరిధిలోని గవర్నమెంట్ ప్రెస్, సీకే రెడ్డి రోడ్డులో రెండు బ్లాక్ స్పాట్‌లను పోలీసు విభాగం గుర్తించారు. వీటి కారణంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందున వాటిని నిరోధించడానికి నిర్ణయించారు. బ్లాక్‌స్పాట్‌ల వద్ద రోడ్డు సేఫ్టీ జాగ్రత్తలు, డైరెక్షన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, సోలార్ బ్లింకర్లు, రోడ్డు మార్కింగ్ ఏర్పాటు చేయటానికి రూపొందించిన అంచనాల మేరకు అయ్యే రూ.43.85 లక్షలు నిధులు కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి విడుదల చేయాలని వచ్చిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు.
- సెంట్రల్ నియోజకవర్గంలోని 60వ డివిజన్ డీస్నీ ల్యాండ్ వద్ద ఉన్న ముస్లిం శ్మశాన వాటికలో కాంపౌండ్‌వాల్, గ్రౌండ్ లెవలింగ్, సీసీ రోడ్డు ఏర్పాటుకు రూ. 48.37 లక్షల నిధులను కార్పొరేషన్ జనరల్ బడ్జెట్ నుంచి కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదం తెలిపారు.
- సర్కిల్–1 పరిధిలోని 40వ డివిజన్‌లో ఎన్టీఆర్ స్ట్రీట్ నుంచి బాలభాస్కర్ స్ట్రీట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ. 36.91 లక్షలు వీఎంసీ సాధారణ నిధుల నుంచి విడుదల చేయాలని వచ్చిన ప్రతిపాదనను సభ్యులు ఆమోదించారు.
- సర్కిల్ 3 పరిధిలోని 18వ డివిజన్ రాణీగారితోటలో బాలస్వామి వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి అయ్యే రూ.25.52 లక్షలు కార్పొరేషన్ జనరల్ ఫండ్స నుంచి చెల్లించాలని వచ్చిన ప్రతిపాదను ఆమోదిస్తూ తీర్మానం చేశారు.

ఓటర్ల జాబితాపై సమీక్ష



పటమట(విజయవాడతూర్పు): విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సెంట్రల్ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం పొలిటికల్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కమిషనర్ చాంబర్లో నిర్వహించిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాల విషయంలో తమ అభ్యర్థనలు కమిషనర్‌కు విన్నవించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా జరగాలని, ఎలాంటి తప్పులు లేకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని కేంద్రాల ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు బి. ఉమామహేశ్వరరావు (టీడీపీ), ఎం. సాంబశివరావు(టీడీపీ), వై. సుందర్ పాల్ (వైఎస్సార్ సీపీ), రామ కృష్ణ (బీజేపీ), సిటీ ప్లానర్ జీవి జీఎస్ంఆ ప్రసాద్, తహసీల్దార్లు వెన్నెల శ్రీను, ఎం. మాధురి, ఎస్ఈ (ప్రాజెక్ట్స్) కె. రామ్మోహనరావు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం



పటమట(విజయవాడతూర్పు): అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్నని శివ జ్ఞానపీఠాధిపతి శివాచార్య స్వామి అన్నారు. గురువారం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో అన్న సంతర్పణ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని రోగులకు, రోగుల సహాయకులకు భోజనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 16,17, 18వ తేదీల్లో ఘంటసాల సంగీత కళాశాలలో తలపెట్టిన సర్ప సుబ్రహ్మణ్య మహా యాగ ప్రచారంలో భాగంగా ఇక్కడికి వచ్చామని, ఇక్కడ ట్రస్ట్ చేస్తున్న అన్నదాన కార్యక్రమం హర్షణీయమన్నారు. ఆకలి తీర్చటం అంటే భగవంతుని సేవించటమేనని చెప్పారు.

సీపీ అభినందన

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): వరల్డ్ చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిడే ఆరేనా ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్న పొలూరి కుమారస్వామి గురువారం పోలీస్ కమిషనర్ టి.కె. రాణాను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2020లో జరిగిన జిల్లా టీం చెస్ చాంపియన్‌షిప్‌లో ప్రథమ, ఏపీ స్టేట్ టీం చెస్ చాంపియన్‌షిప్‌లో ద్వితీయ బహుమతిని పొంది నేషనల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనడంపై కుమారస్వామిని అభినందించారు. 2021- 2022లో తన వద్ద కోచింగ్ తీసుకున్న విద్యార్థులు అండర్–7 నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నట్లు తెలుసుకుని ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీసీపీ విశాల్ గున్ని కూడా కుమారస్వామిని అభినందించారు.

కల్చరల్ పోటీల్లో శరత్‌చంద్ర విద్యార్థుల ప్రతిభ

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కల్చరల్ పోటీల్లో శరత్‌చంద్ర ఐఏఎస్ అకాడమీలో డిగ్రీతో పాటు ఐఏఎస్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఆ పోటీల్లో డిబేట్, క్విజ్, ఎడ్యుకేషన్ స్కిట్ వంటి విభాగాల్లో విజేతలుగా నిలిచి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. విజేతలను గురువారం అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్‌చంద్ర అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటే లీడర్‌షిప్, కమ్యూనికేషన్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెరుగుతాయన్నారు. ఇలాంటి నైపుణ్యాలు ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే వారికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అకాడమీ అకడమిక్ ఇన్‌చార్జి కల్యాణ్ దత్త మాట్లాడుతూ కరెంట్ అఫైర్స్ పట్టు ఈ విజయానికి కారణమని చెప్పారు. ఈ సంవత్సరం ఐఏఎస్ మెయిన్స్ పరీక్షలో తమ విద్యార్థులు ప్రతిభ కనపరిచారని, ఇంటర్వ్యూ కాల్ కోసం వేచి ఉన్నట్లు తెలిపారు.



ఓవరాల్ చాంప్ అవార్డు అందుకుంటున్న శరత్ చంద్ర అకాడమీ విద్యార్థులు

వన సమారాధనను జయప్రదం చేయండి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆధ్వర్యంలో డిసెంబర్ 3న జరిగే కార్తిక వన సమారాధన కార్యక్రమంలో బ్రాహ్మణ కుటుంబాలు పాల్గొని జయప్రదం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పవరపు వెంకట బలరామకృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సత్యనారాయణపురంలోని గాయత్రి కన్వెన్షన్ హాల్లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా విజయవాడ రూరల్, కొత్తూరు తాడేపల్లిలోని బెనడిక్ట్ స్కూల్ పక్కన ఉన్న మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ఆట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా నిర్వహించే ఈ వన సమారాధనలో ఉచిత రవాణ సౌకర్యం కూడ అందిస్తున్నామని, ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి, గాయత్రి కన్వెన్షన్ కోశాధికారి కె.కె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బలరామకృష్ణమూర్తి, కార్పొరేటర్ శర్వాణిమూర్తి

గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గ్రంథాలయ వ్యవస్థ కోసం ఉద్యమాలు చేసిన ప్రముఖులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అమరావతి బోటింగ్ క్లబ్ సీఈఓ కాకాని తరుణ్ అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరావతి బోటింగ్ క్లబ్ సీఈఓ కాకాని తరుణ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ జమల పూర్ణమ్మ పాల్గొని గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్. రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమ రావుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.వి.డి.టీ నగేష్, సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, ఏపీఎల్ఏకే వైస్ ప్రెసిడెంట్ వి.కేశవరావు, సర్వోత్తమ భవన్ మేనేజర్ ఆర్. శివరామకృష్ణ, హనుమంతరాయ గ్రంథాలయ కార్యదర్శి డి. శంకరరావు, గ్రంథాలయాధికారి కె.రమాదేవి పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కాకాని తరుణ్

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

వారోత్సవాల్లో భాగంగా మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎక్సైజ్ సీఐ నాగవాణి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): పేదల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఏపీ ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. స్థానిక 31వ డివిజన్ 206వ వార్డు సచివాలయం పరిధి పసుపుతోటలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష, పెనుమత్స సత్యంతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. కోవిడ్ సమయంలో సైతం గడప గడపకు వైద్యసేవలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధపడకూదనే మహోన్నత ఆశయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే ఆరోగ్య శ్రీ ద్వారా నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేసి ఇంటి వద్దనే ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అతి తక్కువ ఖర్చుతోనే అత్యధిక పోషక విలువలు అంగన్‌వాడీ సెంటర్ ద్వారా పొందవచ్చని ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ పెనుమత్స శిరీష అన్నారు.



మందులు అందజేస్తున్న మల్లాది విష్ణు, పెనుమత్స శిరీష

32వ డివిజన్‌లో..

32వ డివిజన్ 206వ వార్డు సచివాలయం పరిధిలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి గుండే సుందర్‌పాల్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పేరం త్రివేణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

పాయకాపురం(విజయవాడరూరల్): రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్యసేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్లానింగ్‌బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గురువారం 63వ డివిజన్ 276 సచివాలయ పరిధి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, పార్టీ నాయకులు మోదుగుల గణేష్, తిరుపతిరావు, బోరా బుజ్జి, నాని, సూర్యనారాయణ, డాక్టర్ రాథోడ్, సీడీఓ జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వైద్యానికి అధిక ప్రాధాన్యం..

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికీ అన్ని రకాల పరీక్షలు, వైద్య సేవలు అందిస్తున్నారని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. గురువారం 33వ డివిజన్‌లోని 217 సచివాలయ పరిధిలోని భాష్యం స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణు స్థానిక కార్పొరేటర్ శర్వాణిమూర్తితో కలసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఓ డాక్టర్ రామకోటేశ్వరావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే అజెండా

రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ప్రధాన అజెండాతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ప్రజా దీవెనలతో ఈ కార్యక్రమం నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగుతోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ 239వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఆయన తోట వారి వీధిలోని 175 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. స్థానికంగా ఏవైనా సమస్యలు ఉన్నా, అర్హులై ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోయినా వెంటనే వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఉన్న 96 వార్డు సచివాలయాలకు గానూ ఇప్పటివరకు 90 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేశామని చెప్పారు. డిసెంబర్ మాసంలో పట్టాల పండుగ ఉంటుందని.. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా హక్కుతో కూడిన ఇళ్లపత్రాలను లబ్ధిదారులకు అందజేయనున్నామన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పీపుల్స్ అజెండాను సీపీఎం ఏనాడో పక్కన పెట్టేసిందని.. చెదలు పట్టిన సిద్ధాంతాలతో పేదలకు ఒరిగేదేమీ ఉండదని తెలిపారు. పేదలకు ప్రభుత్వం చేస్తున్న మేలులు కంటికి కనబడుతున్నా వారికి పట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఈఈ(ఇంజినీరింగ్) శ్రీనివాస్, డీఈలు గురునాథం, రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అవుతు శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి వెంకట్రావ్, అఫ్రోజ్, ఉమ్మడి వెంకట్రావు, కృష్ణమోహన్, వసంత్, శర్మ, గోపిరెడ్డి, తోపుల వరలక్ష్మి, శోభన్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

ఆరోగ్యకర సమాజానికి సేంద్రియ వ్యవసాయం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించవచ్చని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత అన్నారు. కేబీఎన్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీ, ఎకో క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయం క్షేత్రాన్ని ఆమె గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ, మిద్దె తోటల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జీవాధారిత వ్యవసాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని వర్ణించవచ్చన్నారు. ప్రధానంగా ప్రాంతీయంగా లభించే వనరులతో వ్యవసాయం చేయడానికి అధిక ప్రాధాన్యమిస్తూ, హానికర రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించే విధంగా సేద్యాన్ని చేయాలన్నారు. ఇది పెట్టుబడి లేని వ్యవసాయమన్నారు. దేశంలో క్రీస్తు పూర్వం నుంచి బ్రిటీష పాలన వరకూ సేంద్రియ వ్యవసాయన్నే రైతులు నమ్ముకున్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో హరిత విప్లవం మాటున విదేశీ కంపెనీలు తమ కృత్రిమ ఎరువులు దేశంలో విక్రయించారన్నారు. అత్యధిక దిగుబడులు వస్తాయనే భ్రమతో రైతులు రసాయన వ్యవసాయాన్ని ఎంచుకున్నారన్నారు.

సమకాలీన సాహిత్యాన్ని స్వాగతించాలి

విజయవాడ కల్చరల్: సమకాలీన సాహిత్యాన్ని స్వాగతించాలని జీఆర్‌కే పోలవరపు సాహితీ పీఠం వ్యవస్థాపకుడు గోళ్ల నారాయణరావు అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రమ్య భారతి సాహిత్య వేదిక, కామ్రేడ్ జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ఎంజీ రోడ్డు ఠాగూర్ గ్రంథాలయంలో గురువారం నాకు నచ్చిన కథ, కవిత అంశంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితీరంగ ప్రముఖుడు బోడి ఆంజనేయరాజు అమెరికాలో సాంస్కృతిక అనుభవాలు అంశంగా ప్రసంగ కార్యక్రమం, ఆంజనేయరాజుకు వందన సమర్పణ కేసరి బిరుదు కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణరావు మాట్లాడుతూ సాహిత్య ప్రక్రియల్లో కథానికా సాహిత్యానికి విశిష్టమైన స్థానం ఉందన్నారు. సాహితీరంగ ప్రముఖుడు ఆంజనేయరాజు మాట్లాడుతూ అమెరికాలోని ప్రవాసాంధ్రులు తెలుగు భాషా వికాసానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఠాగూర్ గ్రంథాలయాధికారి రమాదేవి, పుస్తక వారోత్సవాలు అంశంగా ప్రసంగించారు. సాహితీ రంగ ప్రముఖుడు బోడి ఆంజనేయరాజుకు వందన సమర్పణ కేసరి బిరుదుతో సత్కరించారు.



బోడి ఆంజనేయరాజును వందన సమర్పణ కేసరి బిరుదుతో సత్కరిస్తున్న అతిథులు

బాల సాహిత్యంపై దృష్టి సారించాలి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రచయితలు బాలసాహిత్యంపై దృష్టి సారించాలని సాహితీవేత్త, నాటకకర్త వల్లూరి శివప్రసాద్ అన్నారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 'నేటి బాలల కోసం సాహిత్యం' అంశంపై సదస్సును బుక్ ఫెస్టివల్ లైబ్రరీ హాల్లో నిర్వహించారు. శివప్రసాద్ మాట్లాడుతూ బాలల కోసం ప్రత్యేకంగా సాహితీ సృజన జరగాల్సిన అవసరం చాలా ఉందన్నారు. వేటూరి ప్రభాకరశాస్త్రి, చింతా దీక్షితులు, నేదునూరి గంగాధరరావు వంటి ప్రముఖులు బాల సాహిత్యం కోసం చేసిన కృషిని కొనియాడారు. బాలల కోసం సైన్స్ రచనలు చేసిన డాక్టర్ పరుచూరి రాజరామ్, ఆచార్య మైనేని కేశవదుర్గాప్రసాద్ వంటి వారి సాహితీ సృజనను వివరించారు. బాల సాహితీవేత్త భమిడిపాటి బాలాత్రిపురసుందరీదేవి మాట్లాడుతూ బాలల సందేహాలకు సమాధానాలు ఇవ్వగలిగే సాహిత్యం రావాలన్నారు. సభకు డాక్టర్ జీవీ పూర్ణచంద్ అధ్యక్షత వహించారు. సొసైటీ గౌరవాధ్యక్షుడు బాబ్జీ, పబ్లిషర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.